క్లుప్తంగా

'మాండూస్' ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

పీసీ పల్లి: ఇటీవల మాండూస్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు విడుదల చేసినట్లు ఏడీఏ వెంకట రమణ తెలిపారు. నియోజకవర్గంలో మాండూస్ తుఫాన్ దెబ్బకు 33శాతానికిపైగా పంట నష్టపోయిన రైతులకు సుమారు రూ.11.93 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలైంది. నియోకవర్గంలోని మినుము, వరి, బొబ్బెర, మిర్చి పంటలు నష్టపోయిన 13,259 మంది రైతులకు ఈ నిధులు విడుదలైనట్లు తెలిపారు. కనిగిరి మండలంలో 1,453 మంది రైతులు 1400.9 హెక్టార్లలో పంట నష్టపోగా, వారికి రూ.1.40 కోట్లు , హనుమంతునిపాడులో 5,561 మంది రైతులు 4,737.318 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.4.74 కోట్లు, వెలిగండ్లలో 2,297 మంది రైతులు 2241.234 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.2.24 కోట్లు, పీసీ పల్లి మండలంలో 1,834 మంది రైతులు 1563.63 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.1.56 కోట్లు, సీఎస్ పురంలో 593 మంది రైతులు 615.75 హెకార్టలో పంట నష్టపోగా, రూ.64.45 లక్షలు, పామూరులో 1,521 మంది రైతులు 1321.91 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.1.32 కోట్ల పంట నష్టపరిహార నిధులు విడుదలైనట్లు ఆయన వివరించారు. నియోజకవర్గం మొత్తం మీద 13,259 మంది రైతులు 11,880.742 హెక్టార్లలో పంట నష్టపోగా, రూ.11.93 కోట్లు విడుదలైనట్లు వెల్లడించారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం

టంగుటూరు: స్థానిక టోల్ ప్లాజా సమీపంలో బీసీడి ఉదయకుమార్ గార్డెన్స్‌లో వైఎస్సార్ సీపీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గురువారం సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అధ్యక్షతన నిర్వహిస్తున్న సమావేశంలో విశిష్ట అతిథిగా పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వెలిగండ్ల: మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టి.సుకుమార్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు విధిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

ఆనందోత్సాహాలతో హోలీ వేడుకలు


పామూరు: రంగులు చల్లుకుంటున్న యువత

పామూరు: హోలీ వేడుకలను పామూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యువత రకరకాల రంగులు సేకరించి కేరింతల నడుమ ఒకరిపై ఒకరు చల్లుకుని ఉత్సాహంగా గడిపారు. హోలీ పండుగ విశిష్టతను పలువురు వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకుడు యేల్చూరి బాలకొండలరావు, యువత పాల్గొన్నారు.

హనుమంతునిపాడు మండలంలో...

హనుమంతునిపాడు: మండలంలో బుధవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. వెలుగు కార్యాలయంలో మహిళలు రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

స్పందన అర్జీల విచారణలో అలసత్వం తగదు

చీరాల టౌన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలోపు విచారించి పరిష్కరించాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ, పట్టణ రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలు, సచివాలయాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అర్జీలు, పాస్ పుస్తకాలు, రెవెన్యూ అజమాయిషీ, నాలా కన్వర్షన్, స్పందన అర్జీలపై సమావేశాన్ని నిర్వమించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో, సచివాలయాల్లో పనిచేసే వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు స్పందన అర్జీలను త్వరగా విచారించాలన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా రెవెన్యూ ఉద్యోగులు పనిచేయాలని, విధుల్లో అలసత్వం వహించిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. డీటీ పి.సురేష్, ఆర్ఐ శేఖర్, వీఆర్వోలున్నారు.

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి


కనిగిరిలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి


కనిగిరి : గ్రామాల్లో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి


పీసీ పల్లి: గ్రాడ్యుయేట్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


పామూరు : పట్టభద్రుల ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వెలిగండ్లలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచుల సంఘ అధ్యక్షుడు సురేష్‌బాబు

పీసీ పల్లి: ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని పెదయిర్లపాడు సచివాలయ పరిధిలోని గ్రాడ్యుయేట్లను కలిసి కరపత్రాలు అందజేశారు. ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, ఎంపీటీసీలు భూమిరెడ్డి కొండారెడ్డి, అలవల నరసింహారెడ్డి, సూరా మాల్యాద్రి, చెన్నారెడ్డి ఓంకారం, లెక్కల భాస్కర్‌రెడ్డి, సారెడ్డి నాగార్జున, గుర్రం మాల్యాద్రి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

పామూరు మండలంలో...

పామూరు: తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి కోరారు. పామూరు అంకాళమ్మవీధి, ఎన్‌జీవో కాలనీ, నెల్లూరురోడ్డుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, యాదాల వెంకట సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఓగూరి ఏడుకొండలు, శ్రీరాం శ్రీనివాసులు, పి.బాలసిద్ధయ్య, ఎంఏటీ నాయబ్‌రసూల్, బాబు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల మండలంలో...

వెలిగండ్ల: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కనిగిరి నియోజకవర్గ సర్పంచుల సంఘ అధ్యక్షుడు, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు కోరారు. బుధవారం వెలిగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల వద్దకు వెళ్లి నమూనా బ్యాలెట్ పేపర్లు చూపించి వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ టి.నాని, పీఎంసీ చైర్మన్ ఆకుల రవికుమార్, ఎం.ఆదిరెడ్డి, పాల్గొన్నారు.

కనిగిరి మండలంలో...

కనిగిరి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు కనిగిరి పట్టణం, రూరల్ గ్రామాల్లో బుధవారం ప్రచారం చేశారు. పట్టణంలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, వార్డు కౌన్సిలర్ పసుపులేటి దీప ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పోలింగ్ విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో కృష్ణ, తొగురు పిచ్చయ్య, కంటు గురవయ్య, జానీ, చిన్నిగారి కొండలు, బాషా, బొట్టు శ్రీను, సయ్యద్ నాయబ్‌రసూల్, ద్రోణాదుల చెంచులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూరల్ గ్రామాల్లో...

మండలంలోని చీర్లదిన్నె, బల్లిపల్లి, వంగపాడు, కృష్ణాపురం తదితర పంచాయతీల్లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, పార్టీ మండల కన్వీనర్లు అట్లా రామచంద్రారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవి, వెంకటరెడ్డి, తిరుపతిరావు, పాలకొండా కోటిరెడ్డి, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం


కనిగిరి : వైద్యులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు

- కనిగిరిలో కేఎస్‌ఎం సంస్థ ఆధ్వర్యంలో మహిళా వైద్యులకు సన్మానం
- ఎంపీపీ ఆఫీసులో వేడుకలు
- న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, సమాఖ్య ఆఫీసులో మహిళలకు సన్మానం


కనిగిరి : సుజాతను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు


కనిగిరి : ఐకిడ్స్ స్కూల్లో...


సీఎస్ పురం: సర్పంచ్ భారతీ నారాయణరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు, మహిళలు


హనుమంతునిపాడు: వెలుగు కార్యాలయంలో మహిళను సన్మానిస్తున్న వెలుగు సిబ్బంది


హనుమంతునిపాడు : మహిళా దినోత్సవంలో పాల్గొన్న డ్వాక్రా సంఘాల లీడర్లు

కనిగిరి రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం కనిగిరిలో వివిధ పార్టీలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం : మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్, కేఎస్‌ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్ గఫార్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో మహిళా వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రతి పథకంలో మహిళలకే తొలి ప్రాధాన్యత ఇస్తూ రూపకల్పన చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ కలాం, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురళి, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, పి.దీప, దేవకి సత్యవతి, దాసరి పద్మ, జాస్మిన్, మహిళా నాయకులు నాగూర్‌బీ, భారతి, కనమర్లపుడి లక్ష్మి, కరీమున్నిసా, దుర్గమ్మ, భాగమ్మ, ప్యారిజాన్, రామనబోయిన శ్రీను, చినకాశయ్య, వివిధ సంస్థల నాయకులు బొట్టు శ్రీను, నాయబ్ రసూల్, చెంచులు, ఎల్‌ఐసీ నారాయణ, బాబుద్దీన్, అరుణోదర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

విద్యార్థి దశ నుంచే చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరిలోని బాలికల సమీకృత హాస్టల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారి జయంతి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ దిశ యాప్, బాల్య వివాహాల నివారణ చట్టాలు, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయవాది పాశం పిచ్చియ్య, సంస్థల ప్రతినిధులు మంద్రు రమేష్, కిరణ్, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆఫీసులో సుజాతకు సన్మానం...

కనిగిరి ఎంపీపీ ఆఫీసు ఆవరణలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ టీ సుజాతతో పాటు పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సుబ్బారెడ్డి, అట్లా రామచంద్రారెడ్డి, పార్టీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ నాగేంద్రరెడ్డి, శ్రీహరిరెడ్డి, శ్రీరాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య కార్యాలయంలో...

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కనిగిరి డీఆర్‌డీఏ కార్యాలయంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో షారోన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రిలయన్స్ ఫౌండేషన్, షార్ప్ గేమ్స్ ఆధ్వర్యంలో పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం టీ జీవరత్నం, సీసీలు, ఫౌండేషన్ ప్రతినిధులు, జే ఎలీషా, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐకిడ్స్ స్కూల్‌లో...

ఐకిడ్స్ స్కూల్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు వైద్యులు, ఉపాధ్యాయులు, జేవీపీ మహిళా నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షరీఫ్, డాక్టర్ షాహెనా, జేవీపీ నాయకులు గయాజ్, పీ సృజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో మహిళలకు గౌరవం...

సీఎస్ పురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు గౌరవం లభిస్తోందని వైఎస్సార్ సీపీ నాయకుడు ముత్యాల నారాయణరెడ్డి అన్నారు. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి మండలంలోని అయ్యలూరివారిపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డి, వార్డు సభ్యురాలు శాంతకుమారి, జినుగువారిపల్లి అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, ఆశా కార్యకర్త మల్లీశ్వరి, వీవోఏ ఆదిలక్ష్మమ్మ, వలంటీర్ సరస్వతి, పంచాయతీ పరిధిలో వివిధ పదవుల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే నాయబ్‌రసూల్, వైఎస్సార్ సీపీ నాయకుడు గూడపురెడ్డి రమణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు మండలంలో...

హనుమంతునిపాడు: మండలంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వెలుగు, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈవో పెద్దిరాజు, ఏపీఎం నారాయణ తదితరులు హాజరై మహిళలను ఘనంగా సన్మానించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి కె.పి.రావు, లక్ష్మీరెడ్డి, రమణారెడ్డి, సీసీలు జిలాని, మహిళా సంఘ అధ్యక్షురాలు బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత దిశగా అడుగులు


ఏపీసీఎన్ఎఫ్ మేనేజర్ వి.సుభాషిణిని సన్మానిస్తున్న ప్రకృతి వ్యవసాయాధికారులు


సింగరాయకొండ : పారిశుధ్య కార్మికులకు చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తాటిపర్తి వనజ


సింగరాయకొండ : కేక్ కట్ చేస్తున్న ఎస్సై ఫిరోజ్ ఫాతిమా, మహిళా పోలీసులు

ఏపీసీఎన్ఎఫ్ మేనేజర్ సుభాషిణి

టంగుటూరు: ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం..అన్నింటా సగం అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలను మండలంలోని మర్లపాడు గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్, ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి.సుభాషిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే స్థితికి చేరుకుంటున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయానికి పెద్దపీట వేయడం శుభపరిణామమన్నారు. మేనేజర్ సుభాషిణి, ఏఓ స్వర్ణలత, ఎల్-2 విజయలక్ష్మిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామసిరి మూడు జిల్లాల ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఉదయ్‌భాస్కర్, పీవోలు రవికుమార్, మనోహర్, మస్తాన్‌వలి, సుబ్బారావు, ఇసాక్, ప్రకృతి వ్యవసాయాధికారులు టంగుటూరు మండలం ఎంటీ పద్మావతి, ఎల్-1 వెంకట్రావు, కొత్తపట్నం ఎంటీ నరసింహులు, ఎల్-1 రెడ్డప్ప, జరుగుమల్లి మండలం ఎంటీ ఎస్తేరమ్మ, ఎల్-1 పెద్దిరాజు, కొండపి మండలం ఎల్-1 రంజిత్ కుమార్, ఒంగోలు మండలం ఎల్-2 రాధ, మాధవి ఐసీఆర్పీలు శృతి, మరియమ్మ, లీడ్‌ఫార్మర్ కవిత, మర్లపాడు సర్పంచ్ ఆశీర్వాదం పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

సింగరాయకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తాటపర్తి వనజ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పారిశుధ్య కార్మికులకు చీరెలు, కొబ్బరినూనె పంపిణీ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పారిశుధ్య కార్మికులు సర్పంచ్ వనజను శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. పంచాయతీ కార్యదర్శి శరత్, సిబ్బంది శైలజ, వెంకటేశ్వర్లు, రామయ్య పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీసు సిబ్బంది ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమాకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ఫిరోజ్‌ఫాతిమా కేక్ కట్ చేశారు. ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా, షేక్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి


ఓట్లు అభ్యర్థిస్తున్న వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని గెలిపించుకోవడం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని ఆ పార్టీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సింగరాయకొండ, మూలగుంటపాడులో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత సింగరాయకొండ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో వాకింగ్ చేస్తున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులను కలిసి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ అంబటి ప్రసాద్, పార్టీ మండల జేసీఎస్ అధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు, మాజీ సర్పంచ్ ముళ్లపూడి సత్యన్నారాయణ, ఎస్ఎల్ కుమార్, బండి లక్ష్మీనారాయణ, నవీన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప జన్మ నక్షత్ర వేడుకలు

టంగుటూరు: మణికంఠ సత్సంగ్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం సందర్భంగా ఆలకూరపాడు రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. చావా నాగేశ్వరావు ఆధ్వర్యంలో భజన సంకీర్తన నిర్వహించడంతోపాటు 2 వేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ శిబిరంలో 12 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు మక్కెన కోటేశ్వరరావు, అబ్బూరి వర ప్రసాద్, మక్కెన హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి.. సీఎం జగన్


కనిగిరి వైఎస్సార్ భవన్‌లో మహిళా కౌన్సిలర్లు, నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

కనిగిరి రూరల్: మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ భవనలో బుధవారం వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, మహిళా నాయకులను ఘనంగా సన్మానించారు. పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాతరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా మహిళలకు అన్ని విధాలుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పదవుల్లో దాదాపు 50 శాతం పదవులిచ్చి గౌరవించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. తొలుత మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాల్లు టీ సుజాతరెడ్డి, రామనబోయిన ప్రశాంతి శ్రీను, ఎస్‌కే జాస్మిన్ బాను, దేవకి సత్యవతి, పసుపులేటి దీప, నాగూర్‌బీ, ప్యారీజాన్, భారతి, కరీమున్నిసా, దుర్గమ్మ, భాగమ్మ, అరుణ, మహేశ్వరి, వెంకట లక్ష్మమ్మ, కే లక్ష్మీమోహన్ తదితరులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, షఫీ ఆజాద్, శ్రీహరిరెడ్డి, మన్సూర్, మల్లికార్జున, నవీన్, నారాయణ, తిరుపతిరావు, రాజేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు దివ్యాంగ మహిళా నాయకులు బషీరా, నాగూర్‌బీలను సన్మానించారు.

బాలికల వసతి గృహాలకు 12 సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ

కందుకూరు అర్బన్: మహిళా దినోత్సవం సందర్భంగా కందుకూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి-2 ఆధ్వర్యంలో కందుకూరు, చాకిచర్ల బాలికల వసతి గృహాలకు 12 సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేసినట్లు చీఫ్ మేనేజర్ హెతేంద్ర తెలిపారు. కార్పొరేట్ సోషల్ బాధ్యతలో భాగంగా ఒంగోలు రీజనల్ బ్యాంక్ ప్రధాన మేనేజర్ అరుణ సజిత చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు


లింగసముద్రం: లింగసముద్రం గ్రామ శివారు పొలాల్లో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. గ్రామ శివారు పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

మల్లికార్జునస్వామి ఆలయానికి భూమిపూజ


భూమి పూజలో పాల్గొన్న డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీలో అమృత డిగ్రీ కాలేజీ పక్కన నూతనంగా నిర్మిస్తున్న భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి బుధవారం ఉదయం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ట్రస్టు ట్రెజరర్ జెట్టి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ.. ఆలయానికి ఉలిచి కమలాదేవి రూ.85 లక్షల విలువైన భూమిని విరాళంగా ఇవ్వడంతో పాటు లక్ష రూపాయలతో డీప్‌బోరు వేయించారని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. గ్రామ సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, కొండపి ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, కనుమళ్ల సర్పంచ్ మలినేని ఇందిర, నేలపాటి శంకర్, డీకేడీ ప్రసాద్, రాయి రమేష్, రాయి పేర్రాజు, పూనూరు జానకి రామిరెడ్డి పాల్గొన్నారు.

లక్ష్యసాధన దిశగా విద్యనభ్యసించాలి


సభలో మాట్లాడుతున్న ఎంపీపీ గంగసాని లక్ష్మి

పామూరు: ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన దిశగా విద్యనభ్యసించాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి సూచించారు. స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు బుధవారం స్థానిక అనిల్ గార్డెన్స్‌లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సమీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ధనిక, పేద తారతమ్యాలు లేకుండా ప్రతిఒక్కరూ ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక కేటాయింపులు చేశారన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన పథకాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా భరోసానిస్తున్నాయన్నారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే లక్ష్యసాధన సులభతరమవుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఆల్ఫా విద్యాసంస్థల సీపీ సీహెచ్ జయరామిరెడ్డి, నాగరాజు, కేసీహెచ్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.